

బక్క రవీందర్
ఎడిటర్
సెల్: 8501919707


తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 110 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 30 -11-2024 వెల: 5/రూ -




## అలిగి.. సొంతూరికి శిందే

డిప్యూటీతో పాటు హోం కూడా ఇవ్వాలని పట్టు

సీఎం వద్దే హోం ఉంటుందని బీజేపీ స్పష్టీకరణ

ముంబైలో మహాయుతి సమావేశం రద్దు

2లో



## పోరాటం ఫలించింది!

దుద్యాల్ రైతుల్లో హర్షాతిరేకాలు

ఫార్మా కంపెనీలను అడ్డుకోగలిగామంటూ సంబరం

మాకు వ్యవసాయ భూములే దిక్కని స్పష్టీకరణ

# నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

## హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

లక్షమంది రైతులు వస్తారని అంచనా

సాంకేతిక కారణాలతో నిలిచిన రూ.2 లక్షలు.. ఆపై రుణమాఫీ నిధులు విడుదల చేసే అవకాశం

రైతు భరోసాపైనా శు భవార్త చెబుతారని అన్నదాతల్లో ఆశలు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు చేపట్టిన రైతు పండుగ సదస్సుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.

2లో




# ఎన్నికల అక్రమాలపై ఉద్యమం

దేశవ్యాప్తంగా ప్రజాఉద్యమం చేపడతాం

పార్టీ ప్రక్షాళనకు కఠిన చర్యలు తప్పవు

అదానీ కుంభకోణం, మణిపూర్ అల్లర్లు,

మత కల్లోలాలపై ఆందోళనల నిర్వహణ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీలో తీర్మానం

కార్యకర్తలు పోరాటం ఆపొద్దు: రాహుల్

న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలకు, ప్రశ్నార్థకంగా మారిన ఎన్నికల కమిషన్ వ్యవహార శైలికి వ్యతిరేకంగా.. దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమం నిర్వహించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది. ఈవీఎంల దుర్వినియోగం, ఓట్ల లెక్కింపు, ఓటర్ల జాబితా విషయంలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇటీవలి ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) శుక్రవారం ఇక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో సమావేశమైంది. దాదాపు నాలుగున్నర గంటలపాటు జరిగిన ఈ భేటీలో.. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను సమీక్షించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శులు కె.సి.వేణుగోపాల్, జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు, క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ అ?ధ్యక్షుడు ఖర్గే ఈ సమావేశంలో పిలుపునివ్వగా.. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా కార్యకర్తలు నైతిక స్థైర్యం కోల్పోకూడదని రాహుల్ గాంధీ అన్నారు. రెండు రాష్ట్రాల్లో ఫలితాలు తమకు దిగ్భ్రాంతి కలిగించాయన్న సీడబ్ల్యూసీ.. ఒక పథకం ప్రకారం ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేశారని ఆరోపించింది.

2లో



## స్మగ్లింగ్‌కు అడ్డాగా కాకినాడ పోర్టు

అధికారుల నిర్లక్ష్యంతో దేశ భద్రతకు తీవ్ర ముప్పు

అత్యంత ప్రమాదకర పోర్టుగా కేంద్రానికి లేఖ రాస్తా

రేషన్ బియ్యం మాఫియా నెట్‌వర్క్‌ను కట్టడి చేస్తా

ఇప్పుడు బియ్యం ఎగుమతి.. రేపు పేలుడు, మత్తు పదార్థాలు దిగుమతి కావని గ్యారెంటీ ఏంటి?

తనిఖీలకు వస్తానంటే 2 నెలలుగా అడ్డుకుంటున్నారు

సముద్రంలో ఓడపైకి వెళ్లడం కుదరదని అబద్ధాలు

డిప్యూటీ సీఎంగా నాకే అధికారులు సహకరించలేదు

నేనొస్తున్నానని తెలిసి జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లారు

కాకినాడ పోర్టులో మీడియాతో పవన్ కల్యాణ్

2లో

# ఎంతటివారైనా వదిలిపెట్టొద్దు..

## సహకరించిన సిబ్బందిపై క్రిమినల్ కేసులు

## రెవెన్యూ శాఖకు సీఎం ఆదేశాలు



22ఏ నుంచి డీ-నోటిఫై చేసిన భూమి 4,21,433 ఎకరాలు!

ప్రజలు బాధలు పడేది రెవెన్యూ శాఖతోనే.. జనాలను

తిప్పించుకోవడం, వేధించడం కొందరు అధికారులకు అలవాటైంది

భూ రికార్డులు, ధ్రువీకరణ పత్రాల కోసం ఇంకా మీపైనే ఆధారపడాలా?

భూఅక్రమాలు జరిగిన టాప్-10 మండలాలపై దృష్టి

రీవెరిఫికేషన్ నివేదిక ఆధారంగా చర్యలు.. సమీక్షలో సీఎం స్పష్టీకరణ

ప్రభుత్వ భూములను దోచుకున్న ప్రైవేటు భూరాబందులు, వారికి సహకరించిన రెవెన్యూ సిబ్బందిపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. భూ దురాక్రమణదారులకు, ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాహాచేసిన వారికి రెవెన్యూ వ్యవస్థను దాసోహం చేసి.. అక్రమాల్లో కీలక భాగస్వాములుగా మారిన అధికారులపై పక్కా ఆధారాలతో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రెవెన్యూ శాఖను ఆదేశించారు.

2లో



## కేసీఆర్ అంటే పేరు కాదు..

# తెలంగాణ పోరు!

ఇన్నాళ్లూ అణిగిమణిగి ఉన్న శక్తులు ఆయన కుర్చీ దిగగానే రెచ్చిపోతున్నాయి

ఢిల్లీ కీలుబొమ్మలు, గుజరాత్ గులాములతో ప్రమాదం పొంచి ఉంది

కాంగ్రెస్ 420 హామీలు అమలయ్యేదాకా పోరుబాట

'దీక్షా దివస్'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ,కరీంనగర్: 'కేసీఆర్ అంటే పేరు కాదని, కేసీఆర్ అంటే తెలంగాణ పోరు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు పేర్కొన్నారు. ఇన్నాళ్లూ అణిగిమణిగి ఉన్న శక్తులు కేసీఆర్ కుర్చీ దిగిపోగానే రెచ్చిపోతున్నాయని... సమైక్యాంధ్ర నాయుకుల సంచులు మోసిన ద్రోహులు తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు.

2లో

# కేసీఆర్ అంటే పేరు కాదు..

# తెలంగాణ పోరు!

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ కీలుబొమ్మలు, గుజరాత్ గులాములతో తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రమాదం పొంచి ఉందని.. అందుకే తెలంగాణ చరిత్రను రేపటి తరానికి నరనరానా ఎక్కించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ 'దీక్షా దివస్' కార్యక్రమాలను చేపట్టింది. తెలంగాణ భవన్‌లో, కరీంనగర్ జిల్లా అల్గునూరులో జరిగిన కార్యక్రమాల్లో కేటీఆర్ ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ అడుక్కుతినేదని కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి అహంకారంతో వాగుతున్నారు. ప్రజాపోరాటాన్ని కించపరుస్తున్నారు. తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని ప్రధాని మోదీ తెలంగాణ ఏర్పాటును అవమానించారు. అలాంటి వారితో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం. తెలంగాణ ఏర్పాటుతో నష్టపోయిన శక్తులు మళ్లీ పెత్తనం కోసం ఆరాటపడుతున్నాయి. స్వతంత్ర్యం సాధించడం ఎంత ముఖ్యమో, నిలబెట్టుకోవడం అంతే ముఖ్యం. కవులు, కళాకారులు, మేధావులు అంతా తెలంగాణపై జరుగుతున్న దాడిని గుర్తించి.. ప్రస్తుత తరంలోనూ ఆత్మగౌరవ స్ఫూర్తిని రగిలించాలి.

**తెలంగాణ ఆనవాళ్లు లేకుండా చేస్తారట..**

కేసీఆర్, తెలంగాణ ఆనవాళ్లను చెరిపేస్తానని రేవంత్ రెచ్చిపోతున్నారు. అందుకే తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించాలనే దుర్మార్గమైన ఆలోచన చేశారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేస్తున్నారు. సచివాలయం ఎదుట రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టి సిగ్గు లేకుండా ఢిల్లీకి గులాంగిరీ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో మన మీద తుపాకీ పట్టినోడు ఇప్పుడు ఏదోదో వాగుతున్నాడు. అదృష్టం వల్ల నీకు అధికారం ఉండవచ్చు. కానీ ప్రజల గుండెల్లో మాత్రం కేసీఆర్‌పై ఎనలేని అభిమానం ఉంది. ఇక గుజరాతీ సర్దార్ వల్లభ్‌భాయ్ మనల్ని విడిపించారని, ఇంకో గుజరాతీ అభివృద్ధి నేర్పిస్తున్నారని చెబుతూ బీజేపీ నేతలు... తెలంగాణ సాయుధ పోరాటాన్ని, మలి దశ ఉద్యమాన్ని అవమానిస్తున్నారు. కేసీఆర్ పాలన కాలంలో అదానీ, ప్రధాని తెలంగాణలో అడుగుపెట్టే సాహసం చేయలేదు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ మీద పట్టుకోసం వస్తున్నారు. ఆత్మగౌరవం, అస్తిత్వం ప్రమాదంలో పడుతున్నప్పుడు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేయకపోతే తప్పు చేసినవాళ్లమవుతాం. లగచర్లలో భూసేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గడం గిరిజనులు, దళితులు, బీసీలు, రైతులతో కలసి బీఆర్ఎస్ సాధించిన విజయం. మరొక రూపంలో భూములు కావాలని మళ్లీ వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వంపై ప్రతిఘటన మాత్రమే మనకు గత్యంతరం. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ భవన్ ఇప్పుడు జనతా గ్యారేజ్ అయింది. ప్రజలకు ఎప్పుడు ఏ కష్టమొచ్చినా సరే తెలంగాణ భవన్ తలుపులు తీసే ఉంటాయి. తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడేది కేసీఆర్, బీఆర్ఎస్ మాత్రమే.

# పోరాటం ఫలించింది!

(మొదటి పేజీ తరువాయి)

దుద్యాల్: వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఫార్మా కంపెనీల ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవడంతో బాధిత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పోరాటం ఫలించిందని, ప్రజల ప్రాణాలకు ఇబ్బంది కలిగించే ఫార్మా కంపెనీల రాకను అడ్డుకోగలిగామని పోలేపల్లి, రోటిబండ తండా, పులిచర్లకుంట తండా, లగచర్ల, హకీంపేట్ గ్రామాల ప్రజలు సంబరపడుతున్నారు. వ్యవసాయ భూములే తమ కు దిక్కని, ఇతర కంపెనీల ఏర్పాటుపై కూడా ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నారు. లగచర్లలో భూసేకరణపై అభిప్రాయాలు తెలుసుకునేందుకు వెళ్లిన కలెక్టర్ సహా ఉన్నతాధికారులపై స్థానికులు దాడి చేశారనే వార్తలు సంచలనం సృష్టించాయి. లగచర్ల ఘటన తర్వాత ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం గురించి దేశ వ్యాప్త చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భావించిన సీఎం.. దుద్యాల్ మండలంలో ఫార్మా కంపెనీల ఏర్పా టును రద్దు చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ఐదు గ్రామాల్లో 1,358.37 ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం భావించిన సంగతి తెలిసిందే. ఫార్మా విలేజ్ కోసం భూములు సేకరించేందుకు మండల పరిధిలోని పోలేపల్లిలో గత అక్టోబర్ 18న ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించగా అధికారులు నమోదు చేసుకున్నారు. ఎలాంటి గొడవలు లేకుండానే సమావేశం పూర్తయింది. అనంతరం అక్టోబర్ 25న లగచర్లలో చేపట్టిన సమావేశానికి వస్తున్న కాంగ్రెస్ పార్టీ దుద్యాల్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ వాహనాన్ని రోటిబండతండా వద్ద ఆపారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులను దుర్భాషలాడటంతో ఆగ్రహానికి గురైన తండా వాసులు ఆయనపై దాడికి ప్రయత్నించిన నేపథ్యంలో అప్పటి ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం అర్ధంతరంగా నిలిచిపోయింది. ఆ తర్వాత నవంబర్ 11న లగచర్ల రైతుల ప్రజాభిప్రాయ సేకరణ కొరకు దుద్యాల్, లగచర్ల మధ్య సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర ప్రసాద్, తహసీల్దార్ కిషన్ తదితరులు సమావేశ స్థలానికి చేరుకున్నారు. కానీ రైతులెవరూ అక్కడికి రాకపోవడంతో అధికారులు లగచర్లకు వెళ్లారు. గ్రామస్తులకు విషయం వివరించేందుకు ప్రయత్నిస్తుండగానే అధికారులపై దాడి తదనంతర పరిణామాలు చోటు చేసుకున్నాయి.

# నేడు పాలమూరులో రైతు పండుగ బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి)



మహబూబ్‌నగర్: వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించి వ్యవసాయ యాంత్రీకరణ.. నూతన సాంకేతిక విధానాలు, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం అక్కడే మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాలొంటారు.

**సీఎం రాక ఇలా..:** సీఎం రేవంత్ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన స్వగృహం నుంచి బయలుదేరి రోడ్డు మార్గంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో సాయంత్రం 3:30 గంటల వరకు మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌కు వస్తారు. సమీపంలోని రైతు పండుగ సదస్సుకు చేరుకొని స్టాళ్లను పరిశీలిస్తారు. అనంతరం నాలుగున్నర గంటలకు బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతోపాటు మరికొందరు మంత్రులు సైతం సదస్సుకు హాజరుకానున్నట్టు తెలుస్తోంది. బహిరంగసభ ముగిశాక సాయంత్రం ఆరుగంటలకు తిరుగు పయనమై హైదరాబాద్‌లోని తన నివాసానికి సీఎం చేరుకుంటారు.

**భారీగా రైతుల సమీకరణ..**

బహిరంగసభకు అధికార యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం రైతు పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి రైతులను సమీకరించే బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తీసుకున్నారు. మహబూబ్‌నగర్ రీజియన్ నుంచి ఆర్టీసీ 657 బస్సులను కేటాయించింది. వీటితోపాటు ప్రైవేట్ బస్సులు, జీబులు తదితర వాహనాల్లో రైతులు తరలిరానున్నారు. సుమారు లక్ష మంది వస్తారనే అంచనాతో బహిరంగసభకు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2 వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

**రుణమాఫీ, రైతు భరోసాపై ఆశలు..**

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. అయితే సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణాలు మాఫీ కాలేదు. ఈ మేరకు అధికారులు ఇప్పటికే సేకరించిన వివరాలతో జాబితా రూపొందించగా.. దీంతోపాటు రైతు భరోసా నిధుల విడుదలపై రైతు పండుగవేళ సీఎం శుభవార్త అందిస్తారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.2 లక్షలకు పైగా పంట రుణాలను మాఫీ చేస్తామని.. అయితే రూ.2 లక్షలు ప్రభుత్వమే చెల్లిస్తుందని.. మిగతా మొత్తాన్ని రైతులు భరించాలని ప్రజాప్రతినిధులు పలు సందర్భాల్లో చెప్పారు. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకు పైగా రుణాల మాఫీపై రేవంత్‌రెడ్డి ప్రకటన చేయొచ్చనే ఆకాంక్ష అన్నదాతల్లో వ్యక్తమవుతోంది.

# ఎంతటివారైనా వదిలిపెట్టొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

అక్రమార్కులు ఎంతటివారైనా వదిలిపెట్టకూడదని, ప్రభుత్వ భూములను దోచిపెట్టినందుకు బాధ్యులైన వారు ఎట్టిపరిస్థితుల్లో తప్పించుకోకుండా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు పెట్టినట్లుగా ఉండకూడదని, ఫిర్యాదును చూడగానే ఆభియోగాలు ఎదుర్కొనే అధికారి ఎంతటి చట్టఉల్లంఘనలకు పాల్పడ్డారో తెలిసేలా స్పష్టమైన ఆధారాలు జతచేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఇక్కడి సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్పెషల్ సీఎస్ ఆర్.పి.సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మి, అదనపు సీసీఎల్ఏ ప్రభాకర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. అసైన్డ్, చుక్కల, షరతుగల పట్టా భూముల ఫ్రీహోల్డ్‌పై సీఎం చర్చించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న భూ రికార్డుల పునఃపరిశీలన (రీవెరిఫికేషన్) నివేదికను సీసీఎల్ఏ ముఖ్యమంత్రికి అందించారు. నివేదిక ప్రకారం.. పలువురు రెవెన్యూ అధికారులు ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం-1977( పీఓటీ యాక్ట్), ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ చట్టం-1908తోపాటు పలు రెవెన్యూ చట్టాలను ఉల్లంఘించి విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టినట్లు తేలింది. ఫైళ్ల పునఃపరిశీలనలో అక్రమార్కులకు పాల్పడిందెవరో కూడా తేలింది. అలాంటివారిపై.. పీవోటీ చట్టం, రిజిస్ట్రేషన్ చట్ట ఉల్లంఘనలు, సర్వీసు రూల్స్ అతిక్రమణ, అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వానికి నష్టం కలిగించడం, తప్పుడు నివేదికలు ఇవ్వడం, తప్పుడు రిపోర్టులు సృష్టించడం, ఫోర్జరీకి పాల్పడడం, ఫైళ్లను తారుమారు చేయడం వంటి అభియోగాలతో క్రిమినల్ కేసులు పెట్టాలని రెవెన్యూశాఖ ప్రాథమికంగా ప్రతిపాదించింది. ఇందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తప్పు చేసిన అధికారి ఏ స్థాయిలో ఉన్నా చర్యలు తప్పవన్నారు. 'గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన వారు ఎంజాయ్‌చేశారు. మాకేం కాదులే అన్న ధీమా ప్రదర్శించారు. ఇప్పుడు చట్టం తన పని తాను చేయాలి. అక్రమార్కులను వదిలిపెట్టకూడదు" అని సీఎం దిశానిర్దేశం చేశారు. భూముల గోల్‌మాల్, ధ్రువీకరణ పత్రాల జారీ, అవినీతి కేసుల ప్రస్తావన వచ్చినప్పుడు ఆయన రెవెన్యూ శాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. తాను రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు శాఖ తీరే మారడం లేదన్నారు. ఒక్కసారి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేశాక.. ఆ సర్టిఫికెట్ డేటానే అవసరం ఉన్న ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**డిసెంబరులో రెవెన్యూ సదస్సులు..**

రెవెన్యూ సదస్సులను డిసెంబరులో నిర్వహించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే విన్నపాలను, వాటి పరిష్కారానికి అధికారులిచ్చే ఆదేశాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని చెప్పారు. ఆ విన్నపాల పరిష్కారంపై థర్డ్‌పార్టీ సంస్థతో ప్రత్యేక ఆడిటింగ్ నిర్వహించాలన్నారు. దీనివల్ల ప్రజా సమస్యల పరిష్కారం నిజంగా జరిగిందా.. లేదా? ఒక వేళ జరిగితే ప్రజలకు మేలు జరిగిందో లేదో నిర్ధారణ జరగాలని తెలిపారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు.

**అసైన్డ్‌గా చూపి మరీ డీ-నోటిఫై 1,665 ఎకరాలు కొట్టేసిన వైనం**

జగన్ పాలనలో ప్రభుత్వ భూముల పరాధీనానికి పరాకాష్ఠ ఇది. అసైన్‌మెంట్ చేయకుండానే రికార్డులు సృష్టించి, ఆ భూములను అసైన్డ్‌గా చూపి వాటిని 22ఏ నుంచి డీ-నోటిఫై చేశారు. ఈ కేటగిరీలో ఏకంగా 1,665.80 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులు కొట్టేశారు. ఇందుకు రెవెన్యూ అధికారులు సంపూర్ణంగా సహకరించారు. చెరువుశిఖం, కాలువ పోరంబోకు, ప్రభుత్వ భూమి, అసైన్‌మెంట్ పరిధిలో లేని మరో 6,500 ఎకరాలను కూడా అసైన్‌మెంట్ కింద చూపించి 22ఏ నుంచి అక్రమంగా డీ-నోటిఫై చేయించారు. రికార్డుల పునఃపరిశీలన తర్వాత భూముల అక్రమాలకు సంబంధించి తొలి పది స్థానాల్లో ఉన్న 10 మండలాలను రెవెన్యూ శాఖ ఎంపిక చేసింది. ఇవి శ్రీసత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలో ఉన్నాయి. ప్రభుత్వ భూములను అక్రమంగా, చట్టవిరుద్ధంగా పరుల పాల్జేసిన రెవెన్యూ అధికారులపై అసైన్డ్, ఇనాం, రిజిస్ట్రేషన్ చట్టాల ఉల్లంఘన కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిపై సీసీ రూల్స్ ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. తొలుత భూముల అక్రమాలు జరిగిన టాప్-10 మండలాలు, డివిజన్ల పరిధిలోని అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# స్మగ్లింగ్‌కు అడ్డాగా కాకినాడ పోర్టు



(మొదటి పేజీ తరువాయి)

కాకినాడ: కాకినాడ పోర్టు రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిపోయిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. ఇంత భారీగా బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. తీరప్రాంత జిల్లాల్లో ఏ మాత్రం భద్రత లేకపోవడంపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇది దేశ భద్రతకే తీవ్ర ముప్పుగా పరిగణిస్తుందన్నారు. పోర్టు నుంచి యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు భవిష్యత్తులో పేలుడు, మత్తు పదార్థాలు దిగుమతి కావని గ్యారెంటీ ఏంటని ప్రశ్నించారు. కాకినాడ అత్యంత ప్రమాదకరమైన పోర్టు అని ప్రధాని, కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తానని పేర్కొన్నారు. పోర్టులో తనిఖీలకు వెళ్లాలనుకుంటే రెండునెలలుగా తనను అధికారులు అడ్డుకుంటున్నారని, తానొస్తే పదివేల కుటుంబాల జీవితాలు అతలాకుతులం అయిపోతాయని చెబుతూ తనకు సహకరించడం లేదని మండిపడ్డారు. తనిఖీల కోసం శుక్రవారం సముద్రం లోపల నౌకపైకి వెళ్తానంటే అక్కడా అధికారులు అడ్డుకున్నారని, ఏంటని నిలదీస్తే వాతావరణం బాగోలేదంటూ డిప్యూటీ సీఎం అయిన తనకే కథలు చెప్పారన్నారు. కాకినాడ పోర్టులో శుక్రవారం ఉపముఖ్యమంత్రి పర్యటించారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులోని ఓ బార్జిలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత యథేచ్ఛగా రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి అవుతుంటే ఏం చేస్తున్నారని, మాఫియాకు కొమ్ము కాస్తున్నారా అని మండిపడ్డారు. అనంతరం డీప్‌వాటర్ పోర్టు నుంచి సముద్రం లోపలకు అల్లకల్లోల వాతావరణంలోనే 9 మైళ్లు సాహసంతో కూడిన ప్రయాణం చేశారు. అక్కడ నౌక ద్వారా పశ్చిమ ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్న బియ్యాన్ని తనిఖీ చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.

**మాఫియాది పెద్ద నెట్‌వర్క్**

"కాకినాడ పోర్టు బియ్యం స్మగ్లింగ్‌కు హబ్‌గా తయారైంది. హోప్ ఐలాండ్‌ను అడ్డంపెట్టుకుని బియ్యం మాపియా రెచ్చిపోతోంది. గతంలో ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై పోరాడితే మమ్మల్ని అడ్డుకున్నారు. ఆ తర్వాత డ్రోన్ల ద్వారా వీడియోలు తీయించి బియ్యం మాఫియా బండారం బయటపెట్టాం.

# అలిగి.. సొంతూరికి శిందే



ముంబై, నవంబరు 29: మహారాష్ట్ర కొత్త సీఎం ఎవరనే విషయంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఢిల్లీలో బీజేపీ అధిష్టానంతో గురువారం చర్చల తర్వాత శుక్రవారం ముంబైలో జరగాల్సిన మహాయుతి కూటమి సమావేశం రద్దు అయింది. తర్వాత ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, శివసేన అధ్యక్షుడు ఏక్‌నాథ్ శిందే తన సొంతూరు సతారాకు వెళ్లిపోయారు. ఢిల్లీ సమావేశంలో ఆయన పట్టణాభివృద్ధి శాఖతో పాటు హోం మంత్రిత్వ శాఖ కూడా అడిగినట్లు తెలిసింది. హోం శాఖ సీఎం వద్దే ఉంటుందంటూ బీజేపీ అధిష్టానం నిరాకరించినట్లు సమాచారం. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఢిల్లీలో గురువారం రాత్రి జరిగిన సమావేశం తర్వాత విలేకరులకు ఏ విషయమూ చెప్పకుండానే నేతలంతా మౌనంగా వెళ్లిపోయారు. ముంబై తిరిగి వచ్చిన శిందే సొంతూరుకు వెళ్లిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఏదైనా పెద్ద నిర్ణయం తీసుకునే ముందు శిందే సొంతూరుకు వెళ్తుంటారని శివసేన నేత సంజయ్ సిర్సాట్ వెల్లడించారు. కాగా, మహాయుతి సమావేశం ఆదివారం జరుగనుంది.

# ఎన్నికల అక్రమాలపై ఉద్యమం

ఈ ఫలితాలపై సాంకేతిక, రాజకీయ సమీక్షల్ని నిర్వహిస్తున్నామని, త్వరలో మరింత స్పష్టంగా ఈ అక్రమాలను ప్రజల ముందు పెడతామని తెలిపింది. ఫలితాల విశ్లేషణకు అంతర్గత కమిటీలు ఏర్పర్చాలని నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లో జిల్లాలవారీగా సమీక్షలు జరిపి పార్టీ పనితీరును బలోపేతం చేయాల్సిన బాధ్యతను ఖర్గేకు అప్పగించాలని సీడబ్ల్యూసీ తీర్మానించింది. ఎన్నికల్లో ఓటమికి జవాబుదారీ ఎవరిదో నిర్ణయించి కఠిన చర్యలు తీసుకోవాలని నిశ్చయించింది. "మహాత్మాగాంధీ బెల్గాంలో 1924లో పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు జరపాలి. డిసెంబర్ 26-27 తేదీల్లో బెల్గాంలో ప్రత్యేక వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి" అని సీడబ్ల్యూసీ తీర్మానించింది. జమ్మూకశ్మీర్, ఝూర?ండ్‌లో ఇండియా కూటమి పార్టీల గెలుపు, వయనాడులో ప్రియాంక ఘనవిజయంపై సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది. అదానీ, మణిపూర్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో మతపరమైన ఉద్రిక్తతలపై చర్చకు ఒప్పుకోకుండా మోదీ సర్కారు మొండిగా వ్యవహరిస్తోందని నిరసన వ్యక్తం చేసింది. వరుస అపజయాలతో కుంగిపోతున్న కాంగ్రెసకు పూర్వవైభవం రావాలంటే.. పార్టీని మూలాల నుంచి బలోపేతం చేయాలంటే.. కఠిన చర్యలు తీసుకోకతప్పదని ఖర్గే అన్నారు. ఎన్నికల ఫలితాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలంటే ఓటమికి కారకులైన వారిని జవాబుదారీ చేయాలని, పార్టీలో ఉన్న సంస్థాగత లోపాలను సవరించుకోవాలని ఆయన తన అధ్యక్షోపన్యాసంలో పిలుపునిచ్చారు. ఈవీఏంల పనితీరు కూడా ఎన్నికల ఫలితాలపై అనుమానాలను ఏర్పరుస్తున్నాయని, దేశంలో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బా??ధ్యత ఎన్నికల కమిషన్‌ది అని ఆయన చెప్పారు. కార్యకర్తలు, నాయకులు.. అంతా కలిసికట్టుగా పోరాడాలని, ఒకరికి వ్యతిరేకంగా మరొకరు బహిరంగ ప్రకటనలు చేయడం మానుకోవాలని సూచించారు. అది జరగనంత కాలం ప్రత్యర్థులను రాజకీయంగా ఎలా ఎదుర్కొంటామని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వాతావరణం ఏర్పడినంత మాత్రాన విజయం లభించినట్లు కాదని, ఆ వాతావరణాన్ని ఫలితాలుగా మార్చగలిగిన శక్తిని సమకూర్చుకోవాలని పేర్కొన్నారు.

# కేసీఆర్ సచ్చుడో...
# తెలంగాణ తెచ్చుడో..

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్ష దివాస్ చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు



**నినాదమే ఢిల్లీలో మోగిన భయం**

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వచ్చే వరకు కేసీఆర్ 11 రోజులు దీక్ష చేపట్టిన రోజు**



**కేసీఆర్ కళలు కన్న, కళ నిజమైన రోజు**

**సంగారెడ్డి బ్యూరో/రాయికోడ్,నవంబర్29 (డైలీ రిపోర్ట్ ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం మేరకు దీక్ష, దివస్ నిర్వహించడం జరిగిందన్న విషయం తెలిసిందే,అందులో భాగంగా సంగారెడ్డిలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష, దివస్ కార్యక్రమములో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని భాగ్యస్వామ్యులై విజయవంతం చేశారు. అయితే దీక్షా, దివస్ ముఖ్య కారణం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ 15 సంవత్సరాల క్రితం సరిగ్గా ఈ సమయములో అమరణ నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ విషయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా నవంబర్,29 నా దీక్ష, దివస్ నిర్వహిస్తుంది. శుక్రవారం రోజున అన్ని జిల్లా కేంద్రాలలో సామాజిక,సాంస్కృతికంగా, చేపటారు. 2009 నవంబర్,29 నుంచి 11 రోజులు కేసీఆర్ దీక్ష చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పార్టీ నాయకులు కార్యకర్తలు గుర్తు చేశారు.







## చలితో వణుకుతున్న అనాధలకు చేయూతనిచ్చిన జంగన్న గౌడ్



**సంగారెడ్డి బ్యూరో నవంబర్ 29(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో. ఇలాంటి దిక్కు లేకుండా అనారోగ్యంతో చలికి వణుకుతున్న అక్కడే పండుకుంటున్న పేదలను చూసి చలించిన. ఎద్దు మైలారం గ్రామానికి చెందిన సామాజిక సంఘ సేవకులు, కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ కరోనా టైంలో కూడా కరోనా మహమ్మారికి భయపడకుండా ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారు వలస కార్మికులకు తన వంతుగా తన తోసిన సహాయాలు అందించి సహాయం చేశారు అదే సేవలు ఆపకుండా యధావిధిగా సంఘ సేవ చేస్తున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డమీది జంగన్న గౌడ్ గారు. రగ్గులు పంపిణీ చేసి ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం చేయడం జరిగిందిలిఈ సందర్భంలోజంగన్న గౌడ్ మాట్లాడుతూ నేను ఎన్నోసార్లు హాస్పిటల్ ముందు ఉన్న అనాధ రోగులని చూసి బాధనిపించేది మనము ఇంట్లో ఉండే వాళ్లకే చాలా చాలా చలిగా ఉంటుంది. మరి అక్కడ ఉండే వాళ్ళు ఎలా ఉన్నారు అని చూడాలని హాస్పిటల్ ముందుకు వచ్చాను ఎలా ఉన్నారు అమ్మ అని అడిగితే సార్ చలిగా ఉంది ఆకలేస్తుంది అన్నారు ఆ మాటకు బాధేసిన నేను తమకు తోచిన సహకారంతో భోజనము మరియు రగ్గులు తీసుకొచ్చి ఇవ్వడం జరిగింది. పేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఇలా వారికి భోజనం మరియు రగ్గులు ఇస్తుంటే వారి కళ్ళల్లో సంతోషం మాటల్లో ప్రేమానురాగాలు విని నాకు వాళ్ల మాటలే భగవంతుని ఆశీర్వాదం అని చాలా సంతోషం అనిపించింది. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ జంగన్న గౌడ్ ఇప్పటికే అనేకమంది పేదవారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ పేదవారికి చేతుగా నిలుస్తున్నవారికి కళ్ళు గీత కార్మిక సంఘం తరపున అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. వారు ఆయురారోగ్యాలతోటి మరింత ఉన్నత ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, అనిల్ గౌడ్, వెంకట్ , మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండుగను విజయవంతం చేయండి

### బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పథకాలు, ప్రజా విజయోత్సవాలలో భాగంగా రైతు పండుగను విజయవంతం చేయాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఒకపక్క ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉన్న 54,280 కోట్ల రూపాయలతో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు, ధాన్యం కొనుగోలుకు బోనస్, వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 10000 రూపాయలు, రైతు రుణమాఫీ, నూతన మార్గదర్శకాలతో రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి పూనుకుందని అందులో భాగంగానే నేడు పెండింగ్ లో ఉన్న మరో మూడు లక్షల మంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తున్న సందర్భంలో అన్ని మూడు రోజులపాటు గ్రామాలలో రైతు పండుగ నిర్వహించాలని కోరారు. త్వరలోనే క్లస్టర్ల వారిగా ఆదర్శ రైతులను ఎంపిక చేసి రైతులకు మరింత శాస్త్రీయమైన పంట ఉత్పాదకతను నేర్పుతామని, నాణ్యమైన విత్తనాలు దిగుబడులను సాధించి దేశానికే తలమానికంగా తెలంగాణ రైతు సంఘం నిలబడే విధంగా చర్యలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని రకాలుగా ఆదుకొని ప్రజా ఆమోదయోగ్య పాలన అందిస్తామని పేర్కొన్నార. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ విటల్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు


### టి.ఎస్.ఎస్.యు.ఎస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ

**కామారెడ్డి నవంబర్ 29( డైలీ రిపోర్ట్):** సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ శుక్రవారం కామారెడ్డి జిల్లా లింగంపేటలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు టి.ఎస్.ఎస్.యు.ఎస్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ లో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ లో ఏకశిలా పార్కు నందు నిర్వహిస్తున్న ధర్నా శిబిరానికి హాజరై మా ప్రభుత్వం ఏర్పడిన వందరోజులలో మీ యొక్క న్యాయమైన కోరికలు నెరవేర్చడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ ప్రభుత్వము వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి హామీని నెరవేర్చలేదు వెంటనే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన ఆమెను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో డిసెంబర్ మొదటి వారంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షులు వాసంతి, సంతోష్ రెడ్డి, రాజు, విజయ్, హేమలత, రెష్మ,బన్సీలాల్, సంఘూగౌడ్,కృష్ణవేణి మీనా, లలితా , సంజీవ్, తదితరులు పాల్గొన్నారు




## మహాలింగాపురం గ్రామంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**శంకర్‌పల్లి నవంబర్ 29:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామమంతా మారుమోగింది. శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అష్టాదశ కలశాలతో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడి పూజను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి మహా శివుని అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. పడి పూజకు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్పకు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.





# శబరిమల పాదయాత్ర చేసిన శంకర్‌పల్లి అయ్యప్ప స్వాములకు సన్మానం



**శంకర్‌పల్లి నవంబర్ 29:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన సాయి భాస్కర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 1150 కిలోమీటర్ల శబరిమల పాదయాత్ర పూర్తి చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరిగి గురువారం పట్టణానికి స్వాములు వచ్చారు. ఈ సందర్భంగా స్వాములను గురు స్వామి అవల్కర్ రమేష్, కన్నె స్వామి పృథ్వి, మరియు కత్తి స్వామి ఉదయ్ కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. స్వాములు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాలు, 175 గ్రామాల మీదుగా, ప్రతి రోజు 30 నుండి 40 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, శబరిమల చేరుకొని, స్వామిని దర్శించుకుని, తిరిగి స్వగృహానికి చేరుకున్నామని ప్రశాంత్, సాయి కిరణ్ రెడ్డి, విక్రాంత్ సింగ్, ప్రేమ్ గౌడ్, యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు.



## గురు రాఘవేంద్ర స్వామి మఠంలో బ్రాహ్మణ కార్తీక సమారాధన కార్యక్రమం

**శంకర్‌పల్లి నవంబర్ 29:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డులో గల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో శుక్రవారం బ్రాహ్మణ కార్తీక సమారాధన కార్యక్రమం చేవెళ్ల సమాఖ్య అధ్యక్షులు ఎల్ వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి జి సుదర్శన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం సీతా రాముల వారికి అర్చన, అభిషేకాలు చేసి గోవులకు పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల అభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. సమాజంలో వివిధ రంగాలలో సేవలు అందించిన బ్రాహ్మణులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దీక్షా- దివస్ నవంబర్ 29 తెలంగాణ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు



**శంకర్పల్లి నవంబర్ 29:(డైలీ రిపోర్ట్):** తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ గారు ఆమరణ నిరాహారదీక్షకు శ్రీకారం చుట్టిన రోజు. దీక్షా దివస్ ఈ సందర్భంగా మండలం (మునిసిపల్ ) కేంద్రంలో BRS పార్టీ జండా ను బి అర్ ఎస్ మండలం అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి ఎగురా వేయడమం జరిగింది. ఈ కార్యక్రమానికి శంకర్ పల్లి మండల మరియు మునిసిపల్ బిఅర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లులు రాజు నాయక్, మాణిక్య రెడ్డి, పాపా రావు, గాజుల గూడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శేరిగూడ మాజీ సర్పంచ్ సతీష్, లక్ష్మరెడ్డి గూడ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, టంగాటూర్ మాజీ సర్పంచ్ గోపాల్, మహారాజ్ పేట్ మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి సీనియర్ నాయకులు లింగం ముదిరాజ్, ఫహీమ్, మల్లేశం, రాఘవేందర్ రెడ్డి, రాంరెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, పోచయ్య, మహీందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రజా ప్రతి నిధులు, బిఅర్ఎస్ కార్యకర్తలు,యువకులు, అనుబంధ సంఘాలనేతలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకున్న అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

**డైలీ రిపోర్ట్ మెదక్ జిల్లా నవంబర్ 29:** శుక్రవారం అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల శ్రీ వానదుర్గ మాత అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఏడుపాయల దుర్గామాత ఆలయ ప్రధాన అర్చకులు మాకు సాధారణంగా ఆహ్వానం పలికి పూజలు చేయించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మా ప్రాంత ప్రజల పైన ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఈర్ల రాజు లత , అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు కుటుంబ సభ్యులు, అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజల పైన ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## గుంతకల్ భారత ఆహార భద్రతా సంస్థ గోడన్ లని పరిశీలించిన వనగొంది విజయలక్ష్మి

**గుంతకల్,డైలీ రిపోర్ట్ నవంబర్ 29:** గుంతకల్ భారత ఆహార సంస్థ ( FCI ) ను పరిశీలించి అక్కడ సమస్యని తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగానే అక్కడ గోడం లో ఉన్నటువంటి సరుకులు ఏదైతే ఉందో 18 నెలల నుండి బియ్యపు నిలువలు సుమారుగా 25 వేల మెట్రిక్ టన్నులు అలాగే నిల్వ ఉండిపోయాయి అని వారు మనకు చెప్పడం జరిగింది.. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఈ బియ్యపు నిలువల్ని వాడుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే విధంగా వనగుంది విజయలక్ష్మి ఆహార భద్రత సంస్థ సభ్యురాలిగా.. భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆహారం మరియు ప్రజా పంపిణీ సలహా కమిటీ మెంబర్ గా దానికి సంబంధించిన అధికారులకి నివేదికను పంపడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో భారత ఆహార భద్రతా సంస్థ %టషఐ% కి సంబంధించిన మేనేజర్లు అధికారులు పాల్గొనడం జరిగింది.



## జాతీయ స్థాయి అవార్డు సాధించి పెట్టిన వైద్య సిబ్బందికి మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందనలు!!

**స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అభినందన సభ**





**డైలీ రిపోర్ట్, పటాన్చెరు, నవంబర్ 29:** పటాన్ చెరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఎం డీ ఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాదిరి ప్రిథ్వీరాజ్... అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని సత్కరించి, వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ... రోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి.. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించింది.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707